DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, జనవరి 13, 2026

# షాద్ నగర్ లో కేటీఆర్‌కు ఘన స్వాగతం బీఆర్ఎస్ నేతలు

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతం..
- సీఎం సీఎం అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తల నినాదాలు..

3 లో



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి 99 వార్త(డిసెంబర్ ) : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ బైపాస్ కేశంపేట రోడ్డులో మహబూబ్నగర్ వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆరు మండలాల నుండి పట్టణం నుండి ఇసుకేస్తే రాలనంత కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు.



మణుగూరు - ఏటూరునగరం



# ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతన

- ప్రమాదపుటంచున భక్తుల ప్రయాణం..
- దుమ్ము, ధూళి, గుంతలమయం.. అధికారుల నిర్లక్ష్యం..
- మేడారం పై ఉన్న శ్రద్ధ ప్రధాన రహదారులపై లేదేందుకు..
- ఇకనైనా స్పందించండి అంటూ..అధికారులకు భక్తుల వేడుకోలు

తెలంగాణ కుంభమేళా గా ప్రసిద్ధి చెందిన మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ తల్లుల మహా జాతర కు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి.. గుంతల రోడ్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.. మణుగూరు-ఎటురునాగారం ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారినా అధికారులు పట్టించకున్న పాపాన పోవడం లేదు.. గుంతలమయమైన దారిలో దుమ్ము, ధూళి నిండిపోయి ఎదురుగా ఏ వాహనం వస్తుందో అర్థం కాని పరిస్థితితి ఏర్పడింది.. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలి అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

మణుగూరు, (డి డి 9వార్త) ః

6 లో

# అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

- రూ. 15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- పాల్గొననున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి
- ముగ్గుల పోటీలను పర్యవేక్షించనున్న మంత్రులు

7 లో



## డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్

- సన్మానించిన మంత్రి సీతక్క
- ఏటూరునాగారంలో పండుగ వలె సంబరాలు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

10 లో





# ఇష్టారాజ్యంగా మేడారం సీసీ రోడ్డు పనులు

నాణ్యత లేని నిర్మాణాలతో భక్తులకు ఇబ్బందులు

మహాజాతర పేరుతో లక్షల రూపాయలు దుర్వినియోగం?

- జాతర సమీపిస్తుండడంతో హడావుడిగా కాంట్రాక్టర్ల పనులు
- పర్యవేక్షణ శూన్యం,పట్టించుకోని అధికారఘనం
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు
- మంత్రుల ఆదేశాల ఖాతరు చేయని అధికారులు కాంట్రాక్టర్లు
- వర్షాలు వస్తే ఈ రోడ్లు మూన్నాళ్ల ముచ్చటే
- గద్దెల సమీపంలో అతుకుల బొంతలా నిర్మాణం
- దైవదర్శనాలకు తీవ్ర ఆటంకం

2 లో

# ఇష్టారాజ్యంగా మేడారం సీసీ రోడ్డు పనులు

- నాణ్యత లేని నిర్మాణాలతో భక్తులకు ఇబ్బందులు
- మహాజాతర పేరుతో లక్షల రూపాయలు దుర్వినియోగం?
- జాతర సమీపిస్తుండడంతో హడావుడిగా కాంట్రాక్టర్ల పనులు
- పర్యవేక్షణ శూన్యం,పట్టించుకోని అధికారఘనం
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు
- మంత్రుల ఆదేశాల ఖాతరు చేయని అధికారులు కాంట్రాక్టర్లు
- వర్షాలు వస్తే ఈ రోడ్లు మూన్నాళ్ల ముచ్చటే
- గద్దెల సమీపంలో అతుకుల బొంతలా నిర్మాణం
- దైవదర్శనాలకు తీవ్ర ఆటంకం





**ఏటూరునాగారం జనవరి 12 (డీడీ9 వార్త) :** భక్తుల సౌకర్యం కోసమని చేపట్టిన సీసీ రోడ్డు పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు ఏటూరునాగారం పరిధిలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. మహాజాతరను దృష్టిలో పెట్టుకుని భక్తులకు సౌకర్యంగా ఉండేలా సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల నుంచి లక్షలాది రూపాయల నిధులు కేటాయించినప్పటికీ, పనుల నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు హడావుడిగా, ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ చేస్తేనే పనులు పటిష్టంగా జరుగుతాయని, కానీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకంగా చేపట్టిన ఈ సీసీ రోడ్లు జాతర అనంతరం భారీ వర్షాలు కురిసినా, వాహనాల రద్దీ పెరిగినా నిలబడతాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పదికాలాల పాటు నిలిచేలా పనులు చేయాలని మంత్రులు పదే పదే ఆదేశించినా, ఆ ఆదేశాలను ఒక చెవితో విని మరో చెవితో వదిలేస్తున్నట్లుగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పనులు సక్రమంగా జరగకపోయినా, ఆలస్యం జరిగినా బిల్లులు నిలిపివేస్తామని మంత్రులు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినా ఆ హెచ్చరికలను సైతం కాంట్రాక్టర్లు భేఖాతరు చేసినట్లుగానే పనులు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మహాజాతర ఇంకా రోజులు ఉండగానే ఈ పరిస్థితి ఉంటే, జాతర అనంతరం బిల్లులు చెల్లిస్తారా? లేదా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. మహాజాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా ఉండాలని ప్రభుత్వం, మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులు పటిష్టంగా జరిగితేనే భవిష్యత్తులో మళ్లీ నిధులు కేటాయించే అవసరం ఉండదని కూడా మంత్రులు వెల్లడించారు. కానీ ఆ ఆదేశాలకు విరుద్ధంగా నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం జరుగుతోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గద్దెల సమీపంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం అతుకుల బొంతను తలపిస్తోందని, దానిపై నడుచుకుంటూ గద్దెల వద్దకు చేరాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. గద్దెలకు ముందు ఉన్న రోడ్డు పరిస్థితి కూడా అదేవిధంగా వదిలేయడంతో భక్తుల దైవదర్శనాలకు ఈ పనులు ఆటంకంగా మారుతున్నాయని ఆరోపిస్తున్నారు.నాణ్యతలేని పనులపై తక్షణమే చర్యలు తీసుకుని, బాధ్యులైన అధికారులు-కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు చేపట్టాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో దుప్పట్లు, దుస్తులు పంపిణీ

**వాజేడు, జనవరి 12,(డిడి9 వార్త):**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద ఆదివాసీలకు దుప్ప ట్లు, దుస్తులను అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి ఎస్ దివాకర ఆదేశాల మేరకు అభయ ఫౌండేషన్ సహకారం తో వాజేడు మండలం చెరుకూరు పంచాయతీ లోని మారుమూల గిరిజన గ్రామం అయిన ములకనపల్లి గ్రామం యందు సుమారు 20 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా వాజేడు ఎస్సై జక్కుల సతీష్, చెరుకూరు సర్పంచ్ వాసం రాజా బాబు, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ పసుపులేటి సతీష్ లు ఆదివాసి నీరు పేదలకు దుప్పట్లు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మారుమూల మండలమైన వాజేడులో నీ ములకనపల్లి గ్రామం లోని నిరుపేద ఆదివాసులకు దుస్తులు దుప్పట్లు అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు, రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించటం గొప్ప విషయమని వాజేడు లో మరిన్ని మారుమూల ప్రాంతాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. 20 కుటుంబాలకు పంపించిన 6 కుర్తాలు. 44 పిన్నోస్ ,44 బ్లౌజ్ లు.16 బ్లాంకెట్స్. 44 నెక్కర్స్.6 పైజామాలు, 26 ట్రవుసెస్.66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ జయంత్ పాల్గొన్నారు.









# విజయవంతంగా ముగిసిన 69వ కేజీఎఫ్ అండర్–17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

**మణుగూరు. జనవరి 12 (డి డి 9వార్త)**

69వ కేజీఎఫ్ అండర్-17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా, అత్యంత విజయవంతంగా ముగిశాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న యువ క్రీడాకారులు తమ ప్రతిభ, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో రాజస్థాన్ జట్టు మొదటి స్థానం, ఉత్తర ప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం, తెలంగాణ జట్టు తృతీయ స్థానం సాధించి విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కబడ్డీ వంటి సంప్రదాయ భారతీయ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు సమన్వయం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం యువ క్రీడాకారులకు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి బలమైన పునాదిగా మారుతుందని పేర్కొంటూ, క్రీడలను చదువుతో సమానంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టమైన, ప్రేరణాత్మక సందేశాన్ని అందజేశారు. అనంతరం గెలుపొందిన జట్లకు పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ గారు కలిసి ట్రోఫీలు అందజేశారు. విజేతలైన క్రీడాకారులను అభినందిస్తూ, వారి కృషి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. పోటీలను అత్యంత సమర్థవంతంగా, శాసనబద్ధంగా నిర్వహించిన అధికారులు, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రత్యేక అభినందనలకు పాత్రులయ్యారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లక్నవరం లోతట్టు గ్రామాల రైతులకు సాగునీరు ఇవ్వాలని ప్రజావాణిలో వినతి పత్రం

- **తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజద్ పాషా**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండలంలోని లక్నవరం ముంపు మరియు లోతట్టు గ్రామాలైన రాయినిగూడెం కన్నాయిగూడెం పంచాయత్కలపల్లి కొత్తూరు పెగడపల్లి సర్వాపురం దుబ్బగూడెం లాలైగూడెం జగ్గన్నగూడెం అంకన్నగూడెం తదితర గ్రామాల రైతులు సుమారు 5000 ఎకరాలలో వరి మొక్క జొన్న పంట ఈ ఆసంగి ఈ సంవత్సరం వేయడం జరిగింది. ఈ రైతులకు పంట దిగుబడి కోసం ఎస్సారెస్పీ లేదా రంగయ్య చెరువు పైపులైన్ ద్వారా అన్ని చెరువులకు సాగునీరు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. వినతి పత్రం అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... లోతట్టు గ్రామాల రైతులకు ఎస్సారెస్పీ ద్వారా లేదా రంగయ్య చెరువు పైపులైన్ ద్వారా సాగునీరు అందించి ఈ సంవత్సరం యాసంగి పంటను ఆదుకోవాలని జిల్లా అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏజెన్సీ రైతులకు ఈ ఆసంగి పంట చాలా ప్రధానమైన పంట అన్నారు ఎందుకనగా లక్నవరం ముంపు వలన సుమారు 7000 ఎకరాలు ముంపు గురవుతుందన్నారు. జిల్లా నీటిపారు దళ అధికారులు ఏజెన్సీ రైతాంగమును ఆదుకొని అన్ని చెరువులకు గుంటలకు సాగునురిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు మంకిడి కృష్ణయ్య గొంది రవికుమార్ కల్తీ తిరుపతి వట్టం సమ్మయ్య ఆగబోయిన పోతయ్య దబ్బగట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం బీఆర్ఎస్ నేతలు

- **మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో**
- **సీఎం సీఎం అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తల నినాదాలు..**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99వార్త(డిసెంబర్12)...**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ బైపాస్ కేశంపేట రోడ్డులో మహబూబ్నగర్ వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆరు మండలాల నుండి పట్టణం నుండి ఇసుకేస్తే రాలనంత కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు ఆ ప్రాంతమంతా జనసంద్రోహంతో మారిపోవడంతో కాన్వాయ్ నుండే కేటీఆర్ అంజన్న ఎక్కడ అంటూ దగ్గరికి తీసుకున్నారు ఇంతలోనే కార్యకర్తలు పెద్ద ఎత్తున సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా కేశంపేట మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేవలం ఒక్క చిన్న పాటి మెసేజ్ తోనే కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు కార్యకర్తలు ఇంత పెద్ద ఎత్తున వస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను ఎంత మేరకు మోసం చేస్తుందో అర్థమవుతుందన్నారు ఇది బహిరంగ సభ కాదన్నారు కేవలం కేటీఆర్ స్వాగతం పలికేందుకే ఒక్క మెసేజ్ ద్వారా ఇంత పెద్ద ఎత్తున జనసందోహంతో నిండిపోయిందన్నారు భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు...



# నరేంద్రుడి బోధనలు అనుసరణీయం

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జనవరి 12 ( డిడి 9 వార్త )**

యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకమని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం నాడు జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలనిపిలుపునిచ్చారు

వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ,యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ హరికృష్ణ, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచ్ పదవి నుంచి వెంటనే తొలగించాలి

- **టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**భూపాలపల్లి జనవరి 12 ( డిడి 9 వార్త )**

దొంగ కుల ధ్రువీకరణ పత్రాలతో ఎన్నికైన సర్పంచ్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. కాటారం మండలం గుండ్రాతిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తప్పుడు బీసీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థిని వెంటనే తొలగించాలని, అలాగే రెండవ స్థానంలో నిలిచిన గోనే ముకుందం ను సర్పంచ్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూసోమవారం నాడు కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ,

గుండ్రాతిపల్లి గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల సమయంలో సమర్పించిన నామినేషన్ అఫిడవిట్, కుల ధ్రువీకరణ పత్రం తప్పుడు వివరాలతో కూడినవని, వాటిని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే తనిఖీ చేసి, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ సర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళనలు చేయాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## దరఖాస్తు ల పరిష్కారానికి తక్షణ చర్యలు

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జనవరి 12 ( డిడి 9 వార్త )**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.

ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## యువత ఎదుగుదల కు క్రీడలు ఎంతో అవసరం

- **కొత్తపల్లిగోరిలో క్రికెట్, వాలీబాల్,షటిల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్...**

**గోరి కొత్తపల్లి జనవరి 12 ( డిడి 9 వార్త )**

యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ లో యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలుఅలవడతాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైనక్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులకు సూచించారు.

### మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పలు
## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం..

- **20 లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజ్ కాలువల నిర్మాణం..**
- **మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత..**


**మణుగూరు. జనవరి 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన రాయిగూడెం,కమలాపురం గ్రామాలలో లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు సోమవారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపనలు చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కమలాపురం గ్రామంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే సైడ్ డ్రైనేజ్ కాలువల నిర్మాణం వలన గ్రామాల్లో మురుగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు.అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అవసరమైనన్ని నిధులు వెచ్చించి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని స్పష్టం చేశారు.

అలాగే చిన రాయిగూడెం గ్రామం వద్ద గల చింతలకుంట అలుగు వాగుపై 67 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..వర్షాకాలంలో చింతలకుంట అలుగు వాగు ఉధృతంగా పొంగి పోర్లడం వల్ల గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో 67 లక్షల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించడమైందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడి వర్షాకాలంలో గ్రామానికి ఎలాంటి అవరోధాలు లేకుండా రాకపోకలు కొనసాగి ప్రజలకు,రైతులకు,విద్యార్థులకు భారీ ఊరట కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రామారావు,మున్సిపల్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని
## యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- **వివేకానంద ఉచిత కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ..**
- **హాజరైన ఎంపీఓ వెంకటేశ్వరరావు**

**పినపాక, జనవరి 12 ( డి డి 9 వార్త)**

పినపాక మండలంలోని. బయ్యారం, యందు స్వామి వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు భారతదేశ యువతకు ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారంలో గల శ్రీ వివేకానంద ఉచిత లైబ్రరీ కోచింగ్ సెంటర్ వద్ద జరిగిన వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివేకానంద ఉచిత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి తో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు.



స్వామి వివేకానంద స్వరం శతాబ్దం దాటినా నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, ఉపాధ్యాయులు భద్రయ్య, అనుమాటి వెంకటేశ్వర్లు, రాము, విద్యార్థులు నివేదన్, లతా తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట క్రికెట్ టోర్నమెంట్..

- **అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు..**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9 వార్త(డిసెంబర్12)...**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట ఆయన అభిమానులు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ క్రీడలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు ఎప్పుడు ఇలాంటి సహకారం అవసరమైన తన అండ ఉంటుందని వెల్లడించారు. స్ఫూర్తిదాయకంగా ఆడి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. కొడితే సిక్స్ కొట్టాలి అడిగితే రఫ్ వాడాలి అన్న చందంగా ఎమ్మెల్యే బ్యాటు పట్టి బంతులను దీటుగా ఎదుర్కొని పరుగులు సాధించారు. నియోజకవర్గ పరిధిలో టీం లతో జరుగుతున్న ఈ పోటీలకు సంబంధించి విన్నర్ టీంకు రూ. 25000,రన్నర్ టీంకు రూ.15000 బహుమతిగా ఇస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.నేతలు చెంది తిరుపతిరెడ్డి, జమురుద్ ఖాన్, ముబారక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



# కేన్ రక్షిత ప్రాంతానికి నిప్పుపెట్టడం దారుణం

- **డా. సుతారి సతీష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రామప్ప గుడి అతి దగ్గరలో పాలంపేట గ్రామ శివారులో ఉన్న అరుదైన కేన్ రక్షిత ప్రాంతానికి ఈ రోజు నిప్పుపెట్టడం అనేది ఆకతాయిల పని కాదని, కొంత మంది సమూహంగా ఏర్పడి కావాలని చేసిన పని అని వృక్ష శాస్త్రవేత్త, కేన్ మ్యాన్ అఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ తెలిపారు. ఏదో కాకతాలీయంగా చేస్తే ఏదో ఒకవైపు చిన్నగా మంటలు వచ్చేవి కానీ, కావాలని ప్రధానమైన కేన్ గుంపు కు చాలా చోట్ల ఒకేసారి నిప్పు అంటించడం వలన, ఒకేసారి మంటలు ఉవ్వెత్తున, చాలా తీవ్రత తో చెలరేగడం జరిగింది అని తెలిపారు. ఫలితంగా ప్రశాంతమైన, అత్యంత వైవిధ్యభరిత ప్రాంతంలో ఆవాసం ఏర్పరుచుకున్న జీవరాశులలో (కీటకాలు, పాములు, ఉభయచరాలు, నత్తలు, పక్షులు, గబ్బిలాలు, మిగతా జలచరాలు), వేగంగా చలనం లేనివి ఈ రోజు జరిగిన మంటలకు ఆహుతై ఉంటాయని వాపోయారు. ఈ కేన్ రక్షిత ప్రాంతంలో సుమారు 125 జాతుల మొక్కలున్నాయని, వాటిలో చాలా అరుదైన మందు మొక్కలు ఉన్నాయని, నేటి మంటల వేడికి అవి దహించుకపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అంతేకాక నేటి మంటల తీవ్రత వల్ల కేన్ మొక్కలు చాలా వరకు దహించుకపోయాయని, అవి కొమ్ముల ద్వారా మళ్ళీ వృద్ధి చెందడానికి సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. మరింత నష్టం జరుగకుండా కృషి చేసిన ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, ఫైర్, అటవీ సిబ్బంది కి ధన్యవాదాలు. మరొక్కసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా, ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, దోషులపై నాన్‌బెయిలెబుల్ కేసులు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డా. సుతారి సతీష్ డిమాండ్ చేశారు.





# భీమారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- **బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి9 వార్త(డిసెంబర్12)...**

ఫరూఖ్ నగర్ మండలం భీమారం గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం నాడు ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నేత వై.రవీందర్ యాదవ్.అనంతరం మాట్లాడారు.క్రీడలతో ఏకాగ్రత పెరగడంతో పాటు,ఒత్తిడి తగ్గుతుందని, నిర్ణయాలు తీసుకునే శక్తి మెరుగవుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడల పోటీలను నిర్వహించడం అభినందనీయమని, నేటితరం యువత విద్యతోపాటు తమ కిష్టమైన క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. మారుమూల గ్రామీణ స్థాయిలో సైతం పదుల సంఖ్యలో క్రీడాకారులు ఉండడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,సర్పంచులు గీత వీరేశం గుప్త, అశోక్,ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, మాజీ సర్పంచులు విఠల్,శ్రవణ్ పట్వారీ, రాములు నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాజేష్ నాయక్, గ్రామ వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు,నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు...



# గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించండి

- **క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని సర్పంచులు సూచనలు**
- **మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి99వార్త(డిసెంబర్12)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం సోమవారం నాడు హైదరాబాద్ లోని మినిస్టర్స్ ఛాంబర్స్ లో ఫరూఖ్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్‌తో పాటు ఏలికట్ట సర్పంచ్ వాకిటి నవకిరణి బుడ్డ నర్సింహ ముదిరాజ్,రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, దేవునిపల్లి సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్, చేగురు సర్పంచ్ మంకల శ్రీశైలం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ ముదిరాజ్,నర్సింహ ముదిరాజ్ తదితరులు క్రీడా శాఖ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని గ్రామీణ యువతకు క్రీడా రంగంలో అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామ స్థాయిలో క్రీడా మైదానాల అభివృద్ధి,యువతకు శిక్షణా కేంద్రాల ఏర్పాటు, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధానాలు అమలు చేయాలని వారు కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వసతులు, మార్గనిర్దేశం లేక వెనుకబడుతున్నారని పేర్కొంటూ, పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ,గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు...





# రామప్ప హుండీ ఆదాయం 6 లక్షల 71000

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప )దేవస్థానం గ్రా, పాలంపేట మం, వెంకటాపూర్ జి, ములుగు యొక్క హుండీ లను తేదీ. 12:01:2026సోమవారం రోజున ఉదయం 11:00 లకు సదరు దేవస్థానం నందు సహాయక కమిషనర్ కార్యాలయం సూపరిండెంట్ శ్రీ కె. కుమారస్వామి సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,10,530:00 నాణెములు 61,424మొత్తం 6,71,954:00వచ్చినవి. ఇట్టి కార్యక్రమం లో బిళ్ళ శ్రీనివాస్ కార్యనిర్వాహణాధికారి, శ్రీ గిరి బాబు తహసీల్దార్ వెంకటాపూర్ మండలం, మరియు పాలంపేట గ్రామ సర్పంచ్ శ్రీ చల్ల కొండ రాజు కె హరీష్ శర్మ,ముఖ్య అర్చక, ఉమ శంకర్ అర్చక,పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవ సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొరమండల్ గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కొరమండల్ గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.కంపెనీ ఉత్పత్తులను మహిళలు అందమైన ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ విజేతలు అయినా వినీత,నవత,దివ్య లకు బహుమతులు అందించారు. పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు కంపెనీ ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు హుస్సేన్ బాషా,బిక్షపతి,ఫీల్డ్ స్టాఫ్ దిలీప్,గఫర్,ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర నిర్వాహకులు రెడ్డి పవన్,రెడ్డి శంకర్ పాల్గొన్నారు.



# నూతన సర్పంచలకి సన్మానం

**జానగామ జనవరీ 12(డిడి 9 వార్త)**

తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ & BRSV రాష్ట అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారు మరియు రఘునాథపల్లి మండల BRS పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ గారు జనగామ జిల్లా కు చెందిన వివిధ గ్రామ సర్పంచులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ MPTC సింగరి ప్రశాంత్ యాదవ్, యశ్వంతపూర్ గ్రామ సర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్ గారు, గోవర్ధనగిరి గ్రామ సర్పంచ్ తోటకూరి సదానందం యాదవ్, రామారాయిని బంగ్లా గ్రామ సర్పంచ్ కోమలత కనకయ్య యాదవ్, వెల్దిగ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, ముసిపట్ల అరుణ్, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..





## ఘనంగా సమితి సింగారం గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులను సన్మానం

**మణుగూరు. జనవరి 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గా గాండ్ల సురేష్, వార్డు సభ్యులుగా మాదాడి రాజేష్, ఎస్కే రహీం పాషా, సిపిఐ పార్టీ వార్డుగా సభ్యులు వేల్పుల నరేష్, వజ్రా వెంకటేష్ గార్లు గెలుపొందిన సందర్భంగా సుల్తాన్ మహమ్మద్ మజీద్ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడమైనది...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటబోయిన నాగేశ్వర రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే సర్వర్ పాషా మరియు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ కలెక్టరేట్ లో ప్రజావాణి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 12:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.సోమవారం అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల కు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (66) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, మెప్మా ప్రాజెక్ట్, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

## గార్ల,బయ్యారం సీఐ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ యాదవ్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 12:**




గార్ల బయ్యారం సీఐ గా విధులు నిర్వహించిన భూక్యా రవికుమార్ బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల సీఐగా విధులు నిర్వహించిన రవీందర్ యాదవ్ సోమవారం గార్ల, బయ్యారం సిఐ గా బాధ్యతలు స్వీకరించినట్లు సీఐ రవీందర్ తెలిపారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**చిట్యాల జనవరి 12 (డి డి 9 వార్త )**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో స్వామి వివేకానంద 163 వ జయంతిని సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ ఇమామ్ బాబా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద సూక్తులు ఈరోజు ప్రపంచ నలుమూలల వ్యాపించి ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నారని ఈరోజును భారతదేశ వ్యాప్తంగా యువజన ఉత్సవంగా జరుపుకుంటారని బలమే జీవనం బలహీనతే మరణం లాంటి సూక్తులతోని యువకుల్లో మనో ధైర్యాన్ని నింపారని అన్నారు. ప్రపంచ నలుమూలలకు మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలియజేశారని ఆయన యొక్క జీవితం దేశం కోసం పనిచేస్తుందని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి, ఎస్సై శ్రావణ్ కుమార్,ఉప సర్పంచ్ బుర్ర



వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యుడు తౌటం నవీన్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య,జెట్టి కుమార్, చందు,శనిగరం మొగిలి,గుండ కుమార్, వల్లన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షుడిగా కలువల నరేష్.**
- **నియామకాలు ప్రకటించిన రాష్ట్ర కోఆర్డినేటర్ దయానందరావు**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో ప్రారంభమైన ఈ సమావేశంలో మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బహన్ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్ దయానందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల కరీంనగర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ములుగు జిల్లాకు సంబంధించిన నూతన నియామకాలను ఖరారు చేసినట్టు తెలిపారు. ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా కలువల నరేష్‌ను నియమించినట్లు ప్రకటించారు. అలాగే జిల్లా ఇంచార్జ్‌గా పసులాది ముకేష్‌ను నియమించారు. ములుగు నియోజకవర్గానికి గతంలో పనిచేసిన కోగిల అజయ్‌ను తిరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణ, విధి విధానాలు పాటిస్తూ బీఎస్పీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## మణుగూరు - ఏటూరునగరం ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతన..

- **ప్రమాదపుటంచున భక్తుల ప్రయాణం..**
- **దుమ్ము, ధూళి,గుంతలమయం... అధికారుల నిర్లక్ష్యం..**
- **మేడారం పై ఉన్న శ్రద్ధ ప్రధాన రహదారులపై లేదేందుకు..**
- **ఇకనైనా స్పందించండి అంటూ..అధికారులకు భక్తుల వేడుకోలు..**

**మణుగూరు. జనవరి 12 (డి డి 9వార్త)**

తెలంగాణ కుంభమేళా గా ప్రసిద్ధి చెందిన మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ తల్లుల మహా జాతర కు సమయం ఆసన్నమైంది. ఏ పల్లె చూసినా, ఏ పట్నం వెళ్ళినా ఒకటే మాట, ఒకటే పాట జాతరెల్లిపోదామే ,జాతరో జాతరా.. అంటూ పిల్లా పాపలతో, ముల్లె మూటలతో అడుగులన్నీ మేడారం వైపే వేస్తున్న సందర్భంలో...రహదారులు ఏ మేర ఉన్నాయో ఆలోచించుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. పిల్లా పాపలతో సంతోషంగా జాతరకు వెళ్లి మొక్కులు చెల్లించుకుని తిరిగి క్షేమంగా ఇంటికి చేరాలంటే రహదారులు బాగుంటేనే అది సాధ్యపడుతుంది.అటువంటి సందర్భంలో మహా జాతరకు పట్టుమని పది రోజులు కూడా లేకపోగా మేడారం జాతరకు ముఖ్య మార్గమైన మణుగూరు ఎటురునాగారం ప్రధాన రహదారి పరిస్థితి ఎలా ఉంది అంటే ఓ పక్క ఇసుక లారీలు,మరోపక్క బొగ్గులారీలు ఎటువెళ్ళాలో అర్థం కాని పరిస్థితుల్లో,గుంతలమయమైన దారిలో దుమ్ము, ధూళి నిండిపోయి ఎదురుగా ఏ



వాహనం వస్తుందో అర్థం కాని పరిస్థితుల్లో నరకయాతన అనుభవిస్తున్నామని జాతరకు వెళ్ళే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి చేయడం అంటే ఒక్క మేడారంలోనే కోట్లు ఖర్చు చేయడం కాదని,మేడారానికి వచ్చే అన్ని మార్గాలను పట్టించుకుని అభివృద్ధి చేయాలని భక్తులు,పర్యాటకులు ఆవేదన చెందుతున్నారు. లక్షల మంది భక్తులు తరలివచ్చే మహా జాతరకు ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలి అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

# అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

- అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన
- రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- పాల్గొననున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి
- ముగ్గుల పోటీలను పర్యవేక్షించనున్న మంత్రులు

**అశ్వారావుపేట (డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖ కాంగ్రెస్ నేతలు పాల్గొననున్నారు.

ఈ పర్యటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలను మంత్రులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించనున్నారు. అనంతరం మున్సిపాలిటీలో రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని పనుల పురోగతిని సమీక్షించనున్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,



ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు ప్రాజెక్టు పరిధిలో మల్లంపల్లి సెక్టార్ బండారుపల్లి అంగన్వాడి సెంటర్ లో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి సిడిపిఓ శిరీష మరియు సూపర్వైజర్స్ కమరున్నిస రమాదేవి సరస్వతి మరియు అంగన్వాడీ టీచర్లు ప్రథం మాస్టర్ ట్రె నర్స్ శ్రీ డి నాగేశ్వర రావు రాజేశ్వరి వీరితోపాటు తల్లులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపిస్తే అన్ని రకాల అభివృద్ధి జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి తెలియజేయడం జరిగింది. పిల్లల భాష మానసిక మేలు అభివృద్ధి అంగన్వాడి టీచర్లు అన్ని విధాలుగా నేర్పిస్తారని సిడిపిఓ తెలియజేశారు.పి అండ్ జి ప్రథం ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ శ్రీ నాగేశ్వరరావు బండారుపల సెంటర్ కు ఫౌండేషన్ వారి విలువైన ప్లేమెటీరియల్ను యూస్ చేసుకొని పిల్లల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. మాస్టర్ ట్రేనర్ '. శ్రీమతి రాజేశ్వరి మాట్లాడుతూ పిల్లలలో శారీరక అభివృద్ధి జరగాలంటే ఎక్కువ ఆటలు నేర్పించాలని సూచించారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

- రక్త దాన శిబిరం నిర్వహించిన ఆశ్రయ సేవా సొసైటీ
- పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు



**బోనకల్,జనవరి12,(డీడీ9 వార్త):**

జాతీయ కాంగ్రెస్ నాయకురాలు వాయినాడ్ పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ సహకారం తో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నేత పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యం గా సేవా రంగం లో అనేక మందికి సహాయం చేసే వారిగా ఉండాలని, ఆశ్రయ సేవా సొసైటీ ద్వారా ఎన్నో ఏండ్లు గా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. మా పూర్తి సహకారం వీరికి ఉంటుంది అని ఆయన అన్నారు. రక్తదాన కార్యక్రమంలో 25 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా భద్రూ నాయక్, తూటికుంట్ల సర్పంచ్ తుళ్ళూరీ లక్ష్మీ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్, సత్యనారాయణ ,మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, దేగల వేలాద్రి,గోవిందాపురం (ల) సెక్రటరీ మురళీ మండల కాంగ్రెస్ నాయకులు,పాసంగుల పాటి కోటేశ్వరరావు,బీపీ నాయక్,శరత్,మర్సకట్ల సంజీవ రావు, బండి పవన్,నిమ్మతోట జనప్రియ కుమార్, ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు,ఇరుగు నవీన్, తగరం రమేష్,కటకం రత్నాకర్,

వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అలరించిన రంగ వల్లులు

**చిట్యాల జనవరి 12 (డి డి 9 వార్త )**

చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన రంగ వల్లుల పోటీలు అలరించాయి. సర్పంచ్ తౌటం లక్ష్మీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో పోతుగంటి సునీత,మాసు వనిత, వాళ్ళ నిరోషలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలువగా విజేతలకు 5116, తాసిల్దార్ ఇమామ్ బాబా మరియు ఎంపీడీవో జై శ్రీ స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్. ఈ పోటీల్లో మొదటి బహుమతిన గెలుచుకున్నా 5116,3116,1116 నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమామ్ బాబా, ఎంపిడిఓ జయ శ్రీ, ఎసై శ్రవణ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్, వార్డు సభ్యులు తౌటం నవీన్, జెట్టి కుమార్ లతో పాటు మహిళలు, యువతీ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి–సాంప్రదాయాలకు

# పెద్దపీట వేసింది కేసీఆర్ పాలనే

- సంక్రాంతి నాడు 'జై తెలంగాణ – జై కేసీఆర్' అంటూ ముగ్గులు వేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్




**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ మహానేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పదేళ్ల పాలనలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు సముచిత గౌరవం లభించిందని, మహిళల సంక్షేమానికి ఆయన ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణం జీఎం కాలనీ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మహిళలకు బతుకమ్మ చీరలు, పేద ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 16 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారని గుర్తుచేశారు. మహిళా సంక్షేమానికి దిశానిర్దేశం చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మహిళలంతా ఉద్యమానికి అండగా నిలిచి, ముగ్గుల ద్వారా 'జై తెలంగాణ' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని ఆయన అన్నారు. అయితే రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. బతుకమ్మ పండుగకు రెండు సంవత్సరాలుగా చీరలు అందించలేకపోయిన పరిస్థితి ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని, రాబోయే కాలంలో కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి ముందు 'జై తెలంగాణ – జై కేసీఆర్' అంటూ మహిళలు ముగ్గులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ప్రథమ బహుమతి - పద్మ (రూ.10,000),

ద్వితీయ బహుమతి - దుర్గం రేణుక (రూ.5,000),

తృతీయ బహుమతి - దివ్య (రూ.3,000) అందుకున్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కౌశిక హరి మూల, విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత, సరోజిని, నారాయణదాసు మారుతి, వడ్డెపల్లి శంకర్, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, నూతి తిరుపతి, రంగ జ్యోతి, భాను ప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, కిరణ్ జీ, నిమ్మరాజుల సాగర్, గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లీ

## నూతన క్యాలెండరు ఆవిష్కరణ

**మంథని, జనవరి 12 (డిడి 9 వార్త):**

మంథని మండలం బెస్తపల్లి కి చెందిన శ్రీ గంగాదేవి నిత్య ధిపారాధన కమిటీ నాలుగవ సంవత్సరం 2026 నూతన క్యాలెండరు ను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కుల పెద్ద బోరె లింగయ్య చేతులు మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర కుల పెద్దలు ధర్మాజీ నాగేష్, మేడి పెద్దులు, తోకల వెంకటయ్య, అరిపెల్లి తిమ్మయ్య మేడి నరేష్,మండి సతీష్ బోరే సంపత్, కంపెల కమలేష్ గుమ్ముల సాయినీ తేజ్, మద్దుల మల్లేష్, బోరె తిరుపతి, పెద్ద సంఖ్యలో మహిళలు యువత పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు తొలి క్యాలెండరును అమ్మవారి ఆలయం శ్రీ గంగాదేవి దేవస్థానంలో గంగమాత చెంతన ఉంచి కమిటీ సభ్యులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం కుల పెద్ద బోరె లింగయ్య కమిటీ సభ్యుల సేవాలను కొనియాడుతూ అభినందించడం జరిగింది.



# ఆర్జీ -1పర్చేజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో టెండర్ డ్రా ప్రక్రియ

- **వాహనాలు, మ్యాన్‌పవర్ అద్దెకు యూనిట్ రేటు విధానంలో ఎంపిక**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**
సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాల్‌లో పర్చేజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడపడానికి యూనిట్ రేటు విధానం కింద టెండర్ డ్రా ప్రక్రియ నిర్వహించారు. సివిల్ డిపార్ట్మెంట్ వినియోగార్థం 5 సంవత్సరాల కాలానికి 10 టన్నుల సామర్థ్యం గల నాన్-టిప్పర్ లారీ (1) కోసం, అలాగే ఓపెన్ కాస్ట్ గనులు మరియు ఇతర విభాగాల కోసం 5 లారీలకు టెండర్ల ద్వారా డ్రా తీశారు. అదే విధంగా జీడీకే-11 ఇంక్లైన్‌కు రోజుకు నలుగురు చొప్పున అన్‌స్కిల్డ్ మ్యాన్‌పవర్ సరఫరా కోసం కూడా టెండర్ డ్రా నిర్వహించారు. డ్రా ప్రక్రియలో ఒక విజేత బిడ్డర్‌తో పాటు ముగ్గురు స్టాండ్‌బై బిడ్డర్స్‌ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏజీఎం జితేందర్ సింగ్, డీజీఎం (ఫైనాన్స్) ఎస్. ధనలక్ష్మి భాయి, డిప్యూటీ ఎస్.ఈ (పర్చేజ్) సురేష్ కుమార్, పర్చేజ్ విభాగ సిబ్బంది, కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది మరియు బిడ్డర్స్ పాల్గొన్నారు.




# రామగుండం ఎన్‌టీపీసీలో జీఈఎం ముగింపు వేడుకలు

- **విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచిన GEM**
- **సమాజాభివృద్ధిలో భాగంగా శిక్షణ కార్యక్రమం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**
రామగుండం ఎన్‌టీపీసీలో నిర్వహించిన వింటర్ జీఈఎం (GEM) కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. జీఈఎం విద్యార్థుల కోసం నిర్వహించిన శీతాకాల శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలు కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమం దీప ప్రజ్వలనంతో పాటు ఎన్‌టీపీసీ గీతం ఆలాపనతో ప్రారంభమైంది. ఈ ముగింపు కార్యక్రమానికి చందన్ కుమార్ సమంత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాఖీ సమంత, డీఎంఎస్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హెచ్‌ఆర్ హెడ్ బిజోయ్ కుమార్ సిక్దార్ మాట్లాడుతూ..., జీఈఎం వంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ నేర్చుకున్న నైపుణ్యాలను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. శిక్షణను విజయవంతంగా



పూర్తిచేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత జీఈఎం-2025 కార్యక్రమం ముగింపు సందర్భంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమానికి డీజీఎం (హెచ్‌ఆర్) ప్రవీణ్ కుమార్ చౌధరి కృతజ్ఞతలు తెలపడంతో వేడుకలు ముగిశాయి. వింటర్ జీఈఎం కార్యక్రమం యువత సాధికారత, సమాజ అభివృద్ధి దిశగా ఎన్‌టీపీసీ యొక్క నిరంతర కృషిని ప్రతిబింబిస్తోంది.



# స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- **యువత దేశసేవకు అంకితమవ్వాలి : బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**
జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమన్న ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..., యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన జీవితం ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, సేవ, దేశభక్తి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీ నారాయణ, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, కోడూరి రమేష్, మచ్చా విశ్వాస్, మధరబోయిన రాకేష్, అందే రాజ్ కుమార్, బూడిద హర్ష, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

# రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా

- **అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధుల్లో పేకాట, కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను



పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# రామగుండం మున్సిపాలిటీలో తుది ఓటరు జాబితా విడుదల

- **60 డివిజన్లలో 1.83 లక్షల మంది ఓటర్లు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని తుది ఓటరు జాబితాను సోమవారం విడుదల చేశారు.
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్వో ఆంజనేయులు, ఆర్‌ఐలు శంకర్ రావు, ఖాజా, టీపీబీవోలు హిమజ, సిందూజ తదితరులు పాల్గొని ఓటరు జాబితాను ప్రదర్శించారు.
నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 60 డివిజన్లలో 1,83,049 మంది ఓటర్లు ఉండగా,
పురుషులు - 91,441,
మహిళలు - 91,578,
ఇతరులు - 30 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు.
తుది ఓటరు జాబితాను ప్రజల పరిశీలన కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**మహాదేవపూర్ జనవరి 12 ( డిడి 9 వార్త )**

క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. మహదేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించిన మహదేవపూర్ ప్రీమియర్ లీగ్ ( ఎంపిల్ ) క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన హిందుస్థాన్ జట్టు కు మొదటి బహుమతిగా 20,000 రూపాయల నగదు, కప్,మెడల్స్ ను అం




దజేయగా, రన్నరప్‌గా నిలిచిన డ్రీం 11 జట్టుకు 10,000 రూపాయల నగదు, కప్, మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా మైదానాలు ఆధునిక దేవాలయాలు అని అన్నారు. క్రీడల వల్ల సోదర భావం తో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడటమే కాకుండా, పోలీసులు -యువత మధ్య స్నేహభావం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ క్రైమ్ అవగాహనపై కూడా ప్రత్యేకంగా సూచనలు చేశారు. మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు 30 వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ సర్పంచ్ హసీనా, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవన్ కుమార్ , సాయి శశాంక్,రమేష్ తదితరులతో పాటు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ కార్మికుల విజయం

- **వేతనాలు, పండుగ సెలవులు, అలవెన్సుల సమస్యలు పరిష్కారం**
- **ఐఎఫ్టియు పోరాటానికి ఫలితం**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**

ఎన్‌టీపీసీ టౌన్‌షిప్ ఏరియాలోని కంజర్వెన్సీ విభాగాలలో గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న సుమారు వందమంది కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎట్టకేలకు పరిష్కారమయ్యాయి.

ఈ కార్మికులకు గత తొమ్మిది నెలలుగా చట్టపరంగా రావలసిన వేతనంతో కూడిన పండుగ సెలవులు ఇవ్వకపోవడం, అలాగే సుమారు 30 సంవత్సరాలుగా ఐఈ లోకేషన్ అలవెన్సులు పొందుతున్న కొంతమంది కార్మికులకు ఆ అలవెన్సులు నిలిపివేయడం, మరికొంతమందికి చట్టబద్ధమైన ఇతర అలవెన్సుల్లో కోత విధించడం వంటి అన్యాయాలు చోటు చేసుకున్నాయి. ఈ సమస్యలపై గత రెండు నెలలుగా కార్మికులు అనేక రూపాలలో పోరాటం చేసినప్పటికీ యాజమాన్యం గానీ, కాంట్రాక్టర్ గానీ స్పందించలేదు. చివరికి సోమవారం (12012026) ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్‌టీపీసీ సివిల్ ఆఫీస్ ముందు కార్మికులు బైఠాయించి నిరసన చేపట్టారు. నిరసన నేపథ్యంలో హెచ్‌ఆర్ మేనేజ్‌మెంట్, స్థానిక మేనేజ్‌మెంట్ మరియు సంబంధిత కాంట్రాక్టర్ సంఘటన స్థలానికి చేరుకుని, ఐఎఫ్టియు యూనియన్ సమక్షంలో చర్చలు జరిపారు. చర్చల అనంతరం కార్మికుల వేతనాలు, పండుగ సెలవులు, అలవెన్సులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు అంగీకరించడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు బుచ్చయ్య, దుర్గం రవీందర్, సుధాకర్, నరసయ్య, రాయ మల్లమ్మ, ఓదమ్మలతో పాటు సుమారు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

# వృద్ధులు కాదు మన జీవిత మార్గదర్శకులు : మాదినేని సునీత

- **ఘనంగా మాదినేని నిఖిత పుట్టినరోజు వేడుకలు**
- **పలు సేవా కార్యక్రమాలు**

**వైరా, జనవరి 12,డిడి 9 వార్త :**

కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వల్ల ఎందరో వృద్ధులు అనాథలుగా మారుతున్నారని వారు వృద్ధులు కాదు మన జీవిత మార్గదర్శకులు అని 5వ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతుల కుమార్తె నిఖిత పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైరా వరసిద్ధి వినాయక మందిరంలో గోపూజలు నిర్వహించి నిరుపేద మహిళలకు నిత్యఅవసర సరుకులు పంపిణీ గోవులకు దాన అందించారు. అనంతరం వైరా సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 15 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. గొల్లపూడి వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని వారికి కావలసిన వైద్య సేవలు సకాలంలో అందించి వారి ఆరోగ్యానికి తోడ్పడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. చలికాలంలో చలిని తట్టుకునేందుకు వృద్ధులకు దుపట్లను అందించమని తెలిపారు. గతంలో కూడా ప్రతి సంవత్సరం వింటర్లో వృద్ధులను ఆదుకొని దుప్పట్లును అందించామని తెలిపారు. అనంతరం నిఖిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు కోశాధికారి గద్దెనీరజ క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు నాగరాణి మాదినేని రామ నారాయణ నాగమణి మాదినేని హారిక తదితరులు పాల్గొన్నారు.








# మాటిచ్చినట్టే చేసి చూపిస్తున్నాం – యం.డి. నాజీముద్దీన్

- **4వ డివిజన్‌లో ఇందిరమ్మ, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 12 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు యం.డి. నాజీముద్దీన్ అన్నారు. గోదావరిఖనిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది కేవలం పత్రాల పంపిణీ కార్యక్రమం కాదని, పేద ప్రజల ఇంటి కల నెరవేర్చే దిశగా వేసిన మరో గట్టి అడుగుగా అభివర్ణించారు. ప్రజల కోసం నిలబడటం, సమస్యలపై పోరాడటం, అర్హులైన వారికి హక్కులు సాధించడమే తమ రాజకీయ విధానమని స్పష్టం చేశారు. 4వ డివిజన్ అభివృద్ధి, ప్రజల గౌరవమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అండతో, కాంగ్రెస్ పార్టీ బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతామని యం.డి. నాజీముద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.




## మారని అధికారుల తీరు
# ప్రజావాణిలో ఖాళీ కుర్చీలు

- **ఉదయం 11 అయినా కానరాని అధికారులు**

**కారేపల్లి, జనవరి12, డిడి9 వార్త:**

ఖమ్మం జిల్లా సింగరేణి మండల స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారి పోతుంది. మండలంలో 29 శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరు కావాల్సి ఉండగా, ఉదయం 11:30 దాటిన కేవలం ఐదు శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారు. మిగిలిన శాఖల అధికారుల గైర్హాజరుతో ప్రజావాణి వేదికపై ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.. ప్రజావాణి ప్రారంభ సమయానికి అధికారులు రాకపోవడంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తుదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు అధికారులు ఏదో ఒక సమయంలో వచ్చి కేవలం హాజరు సంతకాలు పెట్టుకుని వెళ్లిపోవడం ప్రజావాణి ఉద్దేశాన్నే ప్రశ్నార్థకం చేసింది. సమస్యలు వినేందుకు కాదు...అధికారుల సంతకాల కోసమే ప్రజావాణి అన్నట్లుగా అధికారుల తీరు ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మండల స్థాయిలో పరిష్కారం దొరకకపోవడంతో ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మండల ప్రజావాణి పేరుకే పరిమితమై, అసలు ఉద్దేశం నెరవేరడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్లక్ష్యంతో నీరుగార్చడం తగదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులు స్పందించి మండల ప్రజావాణికి గైర్హాజరైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..



# దివ్య దయ వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన ఇరుగు నవీన్

**బోనకల్,జవనరి12,(డీడీ9 వార్త):**

స్థానిక దివ్య దయ వృద్ధాశ్రమం నందు ఆశ్రయ సేవా సొసైటీ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు ఇరుగు నవీన్ జన్మదిన వేడుకలు బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమం లో ఉండే వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం మండల నాయకులు మాట్లాడుతూ నవీన్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపు కోవాలని. ప్రజా క్షేత్రంలో అనేక మందికి సేవా చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా భద్రూ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్య నారాయణ,రావినూతల సహకార సంఘం మాజీ అధ్యక్షులు మైనేని నారాయణ,మండల నాయకులు బీపీ నాయక్,పాసంగుల పాటి కోటేశ్వరరావు,మారుపల్లి ప్రేమ్ కుమార్,ఆశ్రయ సేవా సొసైటీ సభ్యులు తగరం రమేష్,కటకం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ప్రవీణ్ కు ఘన సన్మానం..!!

- **డి ఎస్పీగా ఎంపికైన ప్రవీణ్ ను సన్మానించిన మంత్రి సీతక్క**
- **ఏటూరునాగారంలొ పండుగ వలె సంబరాలు,,!!**
- **హర్షంవ్యక్తంచేసిన మంత్రి సీతక్క,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త జనవరి 12**

పేదరికంలొ జన్మించిన ప్రవీణ్ చదువుకు అడ్డురాదని బావించిన ఆ యువకుడు పట్టుదలతొ చదివి గ్రూప్ పరీక్షలు రాశాడు, ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన డి.పి. ప్రవీణ్, గ్రూప్-I పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిశారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి అభినందించారు. అనేక అవరోధాలు, కష్టాలను అధిగమించి కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తాను ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సమయంలో సీతక్క తరచుగా తమ పాఠశాలను సందర్శించే వారని, ఆ సందర్భాల్లో ఆమె చెప్పిన మాటలు తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని తెలిపారు ఆ ప్రోత్సాహమే తనను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని ఆయన అన్నారు.



# మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వైరాలోనే కొనసాగించాలి

- **రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల డిమాండ్**



**వైరా, జనవరి 12,డిడి9 వార్త :**

వైరా లోగల మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోనకల్‌కు తరలించడానికి ప్రభుత్వం పూనుకోవడం సరైన చర్య కాదని, ఎంవిఐ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. సోమవారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతి రావు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బాణాల వెంకటేశ్వర్లు, వైరా టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, టీడీపీ నాయకులు సురేందర్, మొత్కూరు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వైరా, తల్లాడ, కొనిజర్ల, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలకు కేంద్రంగా ఉన్న జంక్షన్ వైరా పట్టణమని, అలాంటి వైరాలోనే మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉండటం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు అన్నారు. రైతులు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, డ్రైవింగ్ లైసెన్స్ పనుల కోసం బోనకల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న వైరాలోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క బోనకల్‌లో అవసరమైతే నూతనంగా సబ్ రిజిష్టేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి , వైరాలో ఉన్న కార్యాలయాన్ని మాత్రం తరలించకూడదని సూచించారు. వైరాలోని మోటార్ వెహికల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని అన్ని మండలాల ప్రజలను సమీకరించి ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు నాయకులు తోట నాగేశ్వరరావు, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్, టీఆర్ఎస్ నాయకులు లాల్ మహమ్మద్, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మనుబోలు వెంకటకృష్ణ, ఏదునూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 25 ప్రకారం హేతు బద్దీకరణ చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం

- **పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలి**
- **ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి**
- **సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**
- **జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలి**



**బోనకల్,జవనరి12,(డీడీ9 వార్త):**

జీవో నెంబర్ 25 ప్రకారం హేతుబద్ధీకరణ చేస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుతీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయనీ అలాంటి జీవోను మార్పు చేయాలని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు కనీసం ఉండేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని, 50 మంది విద్యార్థులను పాఠశాలకు తరగతి ఉపాధ్యాయ నియమించాలని సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, అసంబద్ధమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు,జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులు ,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సమంజసం కాదన్నారు.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించేలా విద్యాహక్కు చట్టం 2009లో అవసరమైన మార్పులు చేయాలన్నారు.నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ విధానంని రద్దు చేయాలన్నారు,ఎన్ఈపి 2020 ని రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్(AIJACTO) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని, గురుకుల పాఠశాల సమయసారణిని మార్చాలని, మధ్యాహ్న భోజనాని ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వాలనే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నందమూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కరుణగిరి చర్చిలో మొక్కు తీర్చుకున్న ఎస్సీ కాలనీవాసులు

- **గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తాము**
- **సర్పంచ్ బానోతు జ్యోతి-కొండ**



**బోనకల్,జవనరి12,(డీడీ9 వార్త):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి ఘన విజయం సాధించడంతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఎస్సీ కాలనీవాసులు ఖమ్మం కర్ణగిరి చర్చిలో ప్రత్యేక మొక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతి సౌభ్రాతృత్వాలు కొనసాగాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రార్థించారు.

ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మొక్కు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఐక్యత, సామరస్యం నెలకొని ఉన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి కోసం మరియు మా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎస్సీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. బోనకల్ గ్రామ ప్రజల ఆశలను నిరాశ పరచకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం అనంతరం కాలనీవాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కొత్త ప్రజా ప్రతినిధిని కోరారు. ఎన్నికల అనంతరం శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ మొక్కు కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది... ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ అంతోటి శ్రీను, ఆరవ వార్డ్ మెంబర్ అంతోటి సునీత, 11వ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను మరియు బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా "రక్తదాన శిబిరం"

- **రక్తదానమే అసలైన పునర్జన్మ: నీలి ప్రకాష్**
- **గుండె ఆరోగ్యానికి రక్తదానం మేలు: జి. కిరణ్**
- **30 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు**





**చర్ల, జనవరి 12 డిడి9 వార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జన్మదినం (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా చర్లలో సేవా దృక్పథం వెల్లివిరిసింది. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, 'మీకోసం మేమున్నాం' కమిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హ్యాండ్స్ మరియు నితిక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తలసేమియా, సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం చర్ల లోని రైతు వేదిక హాలు లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

**రక్తదానమే అసలైన పునర్జన్మ: నీలి ప్రకాష్**

రక్త కొరత లేని సమాజమే లక్ష్యం: కొప్పుల మురళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 'మీకోసం మేమున్నాం' సంస్థ అధ్యక్షులు నీలి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించే శక్తి ఒక్క రక్తదానానికే ఉందని కొనియాడారు. "ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత" అని ఆయన పేర్కొన్నారు.

**రక్త కొరత లేని సమాజమే లక్ష్యం: కొప్పుల మురళి**

మదర్ థెరిస్సా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో గర్భిణీలు, తలసేమియా చిన్నారులు రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని చూసి ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తం అందక ఎవరూ మరణించకూడదన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

**గుండె ఆరోగ్యానికి రక్తదానం మేలు: జి. కిరణ్**

లయన్స్ క్లబ్ అధ్యక్షులు జి. కిరణ్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎదుటివారి ప్రాణాలు కాపాడటమే కాకుండా, దాతలకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అవగాహన





కల్పించారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సామ్యూల్, శ్రీకర్ వంశీ, నితిక ఫౌండేషన్ నిర్వాహకులు నిఖిల్, సౌజన్య, రెడ్ క్రాస్ టెక్నీషియన్ ఆదినారాయణ, భద్రాద్రి బ్లడ్ సెంటర్ టెక్నీషియన్ చందు, చింటు, సాయి కిరణ్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మినీ మేడారం(తోగ్గూడెం) లో ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ..

**మణుగూరు. జనవరి 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామపంచాయతీ లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ తల్లుల ఆలయం (మినీ మేడారం) వద్ద ఈ నెల 28 వ తేదీ నుండి జరగబోయే జాతరకు సంబంధించిన ఏర్పాట్లను మణుగూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి రవీందర్ రెడ్డి, సి ఐ నాగబాబు తో కలిసి పరిశీలించారు.జాతరకు తరలివచ్చే వాహనాలకు సంబంధించిన పార్కింగ్ స్థలం, అలాగే జాతరలో నిర్వహించే దుకాణాల సముదాయానికి స్థలం కేటాయింపు తదితర అంశాలపై ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు మరియు పంచాయతీ ప్రతినిధులు,గ్రామపెద్దల ఆధ్వర్యంలో చర్చించారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సి ఐ నాగబాబు లు ఆలయ కమిటీ చైర్మన్ ఊకె. వీరయ్య, తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం.కృష్ణ, కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# లద్నాపూర్‌లో శ్రీ గోదాదేవి రంగ నాయకుల కళ్యాణ మహోత్సవం

**మంథని, జనవరి 14 (డిడి 9 వార్త)**

లద్నాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ గోదా రంగనాయకుల స్వామి ఆలయం, దాసాంజనేయ స్వామి ఆలయం మరియు శివ నాగేంద్ర ఆలయంలో బుధవారం ఉదయం 10:01 గంటలకు శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# భద్రాచలంలో గంజాయి పట్టివేత

- **11.3 కేజీల ఎండు గంజాయి స్వాధీనం**
- **నలుగురు నిందితుల అరెస్ట్.. ఆటో సీజ్**

**భద్రాచలం, జనవరి 12 డిడి9 వార్త**

భద్రాచలంలో సోమవారం ఎక్సైజు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు జరిపిన తనిఖీల్లో 11.300 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కూనవరం రోడ్డులోని ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు ఆటోలో అనుమానాస్పదంగా ఉండగా వారిని తనిఖీ చేయగా వారిని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. ఒరిస్సా రాష్ట్రం కలిమెల ప్రాంతం నుంచి భద్రాచలంనకు ఈ గంజాయిని తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. మణుగూరు, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన నలుగురు వ్యక్తులు బాహ్యావరపు వరప్రసాద్, నల్లపు కళ్యాణ్, బోడ తరుణ్ తేజ, వాగే సాయి చరణ్ లను అదుపులోకి తీసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్కు తరలించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.7.60 లక్షలు ఉంటుందని ఎక్సైజు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై శ్రీహరి రావు , హెడ్ కానిస్టేబుల్ ఎంఎ. కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్ ,హరీష్, వీరబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఏజెన్సీ హక్కులకై నేతకాని కులస్థుల ధర్నా

- **నేతకాని సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి.**

**జనవరి 12 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏజెన్సీ నేతకాని సంఘం ములుగు జిల్లా నాయకులు జాడి రమేష్, సెగ్గం రమణకర్ గార్ల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని,గౌరవ అధ్యక్షులు దుర్గం సమ్మయ్య నేతకాని గార్లు హాజరయ్యారు. ధర్నా కార్యక్రమం అనంతరం ములుగు జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని గారు,సంఘం గౌరవ అధ్యక్షులు దుర్గం సమ్మయ్య నేతకాని గార్లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తర తరాలుగా నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీ లో ఉన్న పూర్తి స్థాయి చట్టాలు, హక్కులు వర్తించేటట్టు చట్ట సవరణ చేయాలనీ ,తక్షణమే ఏజెన్సీ నేతకాని అభివృద్ధి సంస్థ 2000 వేల కోట్లతో ఏర్పాటు చేయాలని, నేతకాని కులస్తుల సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 1/70 యాక్ట్, పిసా చట్టాలలో మా నేతకాని కులస్తులను భాగస్వాములు చేస్తూ చట్ట సవరణ చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



# ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు

**భద్రాచలం, జనవరి 12 డిడి9 వార్త**

భద్రాచలంలోని గొల్లబజారులో సోమవారం సీపీఎం నాయకులు బండారు శరత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా బండారు శరత్‌బాబు మాట్లాడుతూ ముగ్గుల పోటీల ద్వారా మహిళలలో ఐకత్యను చైతన్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఆడ పిల్లలను ప్రోత్సహిస్తే సాధించలేనిది ఏమీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి, పి. సునీత, శైలజ, ప్రసన్న పాల్గొన్నారు.

## మన ఆలోచనలే చేసే పనులను నిర్ధారిస్తాయి...!!

సబ్బు కలం

మనస్సులో నిగూఢంగా గూడుకట్టుకున్న భావనలు రకరకాల ఆలోచనలకు పురిగొల్పుతాయి.ఆ ఆలోచనలు మంచివి, చెడువి,దుర్మార్గమైనవి ఉంటాయి. ఆ ఆలోచనలే మనను చేతలుగా ఉసిగొల్పుతాయి.మనం వాటిని సామాజిక కట్టుబాట్లకు లోబడి సామాన్యంగా అమలుచేస్తాం.కొందరు విపరీత ధోరణులలో పెడత్రోవ బడుతూ సామాజిక విద్రోహులవుతారు.

అందుకే నీవెంత జ్ఞానివైనా సమాజోద్ధరణకు దారులువేసే ఆలోచనలు చేయాలి, తప్ప నీ జ్ఞానాన్ని దుర్మార్గం పట్టనీయకుండా జాగ్రత్తపడాలి. ధైర్యం,బలం కలిగిన వ్యక్తివైతే పది మందికి సహాయపడుతూ, నీ జీవితం సాఫీగా సాగిపోయే ఆలోచనలు సమాజం అల్లకల్లోలం కాకుండా ఉంటుంది. నీవు బ్రతుకు



బ్రతికించు.

**సబ్బు నాగయ్య ప్రజా కవి**
**రాజుపేట**
**సెల్:-9573996828**

## డివిజన్ ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని మంత్రి కి వినతి



**మంథని, జనవరి 12 (డిడి 9 వార్త);**

మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి మంథని పట్టణంలో స్థలం, అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, మంథని డివిజన్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శాశ్వత కార్యాలయం అవసరమని, ప్రెస్ క్లబ్ భవన్ ఏర్పాటుతో జర్నలిస్టులకు మరింత సౌకర్యం కలుగుతుందని వివరించారు. డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్‌కు అనువైన స్థలం కేటాయించడంతో పాటు ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లను సన్మానించిన మేకల మార్కెట్ నాయకులు

**మంథని, జనవరి 12(డిడి 9 వార్త);**

సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్ లో ఇటీవల ఎన్నికైన స్థానిక రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ లను సోమవారం మేకల మార్కెట్ నాయకులు ఘనంగా సన్మానించారు. మైసమ్మ దేవాలయంలో పూజరి శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ లను శాల్వాలతో సత్కరించి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఒర్రె సురేష్,ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, ఎండీ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# రైస్‌మిల్లుల కోట్ల దోపిడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు..

**మంథని, జనవరి 12 (డిడి 9 వార్త)**

పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఐకెపి, పీఏసీఎస్‌ల ద్వారా వడ్లను కొనుగోలు చేసి, మిల్లింగ్ అనంతరం ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా, రైస్‌మిల్లర్ యజమానులు సీఎంఆర్ ఎగవేతకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన మంథని డివిజన్ దళిత నాయకులు ఊట్ల శ్రీనివాస్ ఈ ఫిర్యాదును అందజేశారు. రైస్‌మిల్లుల్లో భారీ స్థాయిలో దోపిడీ జరుగుతున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన వారిని ఎవరు కాపాడుతున్నారో స్పష్టత ఇవ్వాలని, ఇప్పటివరకు ఎగవేతదారులపై సమగ్ర విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. ఈ అక్రమాలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకరిస్తున్నట్లు అనిపిస్తోందని ఊట్ల శీను ఆరోపించారు. ఇప్పటికైనా ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు, పౌర సరఫరాల శాఖ మంత్రిని కలిసి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను స్పష్టం చేశారు.



## యువత క్రీడల్లో ముందుకు రావాలి : పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్

**మంథని, జనవరి 12 (డిడి 9 వార్త)**

యువతకు క్రీడలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ, పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీ సోమవారం పెద్దపల్లి నుంచి కమాన్‌పూర్ మండలం మీదుగా రామగిరి మండలంలోని పన్నూర్ "ఎక్స్" రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ టార్చ్ ర్యాలీకి ఎంపీడీవో శైలజా రాణి, పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్, సూపరిండెంట్ ఉమేష్, ఈసీ మౌనిక, సెక్రటరీలు ప్రేమలత, స్వప్న, సీఓ సత్యం, టీఏలు అఖిల, సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు, రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య తదితరులు పాల్గొని క్రీడా జ్యోతి ర్యాలీకి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తోందని తెలిపారు.గ్రామీణ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్-2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తూ యువతను క్రీడల వైపు ఆకర్షిస్తున్నట్లు పేర్కొన్నారు. టార్చ్ ర్యాలీ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువత క్రీడల్లో ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రానికి దేశ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలనే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉన్నదని తెలిపారు.





## మిషన్ భగీరథ కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి..

- **మిషన్ భగీరథ కార్మికులు సీఐటీయూ లో చేరిక..**

**జనవరి 12 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం మిషన్ భగీరథ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి హాజరై మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నారని, కనీసం పండగ సమయంలో కూడా జీతాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో పలుచోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్లు అక్కడక్కడ ఏమైనా అవంతారాలు జరుగుతున్న చోట కార్మికులు చేయలేని విధంగా ఉంటే సిసి రోడ్ల కింద నుంచి లైన్ గాని అలాగే ఐదు ఆరు మీటర్ల తవ్వవలసిన చోట జెసిబి వినియోగించే అవకాశాలు ఉన్నచోట కార్మికులను మీరే తవ్వాలి అని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, దీనిపై స్పందించి అధికారులు వెంటనే జెసిబి ని ఏర్పాటు చేయాలని కోరడమైనది.

**మిషన్ భగీరథ మండల కమిటీ ఎన్నిక.**

వెంకటాపురం మండలం కార్యదర్శిగా నర్సింమూర్తి, కోశాధికారిగా సతీష్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, నరేంద్ర, మధు, మహేష్, రాము, ప్రదీప్, లక్ష్మయ్య, సంతోష్, నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది.

## స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించిన బీజేపీ పార్టీ

**మంథని, జనవరి 12 (డిడి 9 వార్త)**

భారతదేశ గొప్పతనాన్ని, సనాతన ధర్మ మహత్తును ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ రోజు రామగిరి మండలం సెంటనరీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అమెరికాలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచ దేశాల ప్రతినిధుల మధ్య భారతదేశం తరఫున స్వామి వివేకానంద సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాలు, భారతీయ సంస్కృతి విలువలను విశదీకరించారని తెలిపారు.

స్వామి వివేకానంద ఉపన్యాసాలకు మంత్రముగ్ధులైన వివిధ మతాల ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారని, ఆయన వల్లే భారతదేశం ప్రపంచ వేదికపై అఖండ దేశంగా వెలుగొందిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి సంస్థ వ్యవస్థాపకుడు దొంతుల సురేష్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అర్హులైన గిరిజనులందరికి సంక్షేమ పథకాలు అందాలి

- **భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు**

**భద్రాచలం, జనవరి 12 ( డిడి9 వార్త )**

అర్హులైన గిరిజనులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరములో నిర్వహించిన గిరిజన దర్బార్లో

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కులాంతర వివాహం ప్రోత్సాహకం ఇప్పించుట కొరకు, సౌర గిరి జల విద్యుత్ ద్వారా బోర్లు మోటార్లు ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదుతో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీల బాయి, నరేందర్, మోహన్, జోగారావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు ప్రాజెక్టు పరిధిలో మల్లంపల్లి సెక్టార్ బండారుపల్లి అంగన్వాడి సెంటర్ లో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి గారు సిడిపిఓ శిరీష గారు మరియు సూపర్వైజర్స్ కమరున్నిస రమాదేవి సరస్వతి మరియు అంగన్వాడీ టీచర్లు ప్రథం మాస్టర్ ట్రే నర్స్ శ్రీ డి నాగేశ్వరరావు రాజేశ్వరి వీరితోపాటు తల్లులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపిస్తే అన్ని రకాల అభివృద్ధి జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి తెలియజేయడం జరిగింది. పిల్లల భాష మానసిక మేలు అభివృద్ధి అంగన్వాడి టీచర్లు అన్ని విధాలుగా నేర్పిస్తారని సిడిపిఓ తెలియజేశారు.పి అండ్ జి ప్రథం ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ శ్రీ నాగేశ్వరరావు బండారుపల సెంటర్ కు ఫౌండేషన్ వారి విలువైన ప్లేమెటీరియల్సు యూస్ చేసుకొని పిల్లల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. మాస్టర్ ట్రేనర్ '. శ్రీమతి రాజేశ్వరి గారు మాట్లాడుతూ పిల్లలలో శారీరక అభివృద్ధి జరగాలంటే ఎక్కువ ఆటలు నేర్పించాలని సూచించారు.




# చెట్లు కూల్చితే చట్టం లేదు...కంకవనం తెస్తే నేరమా?

- **ఊరట్టం ఏరియాలో గుడిసెలపై అటవీశాఖ దౌర్జన్యం**
- **రోడ్డు పనుల పేరుతో అడవిలో చెట్ల నరికిన పట్టించుకోలేదు**
- **కాంట్రాక్టర్ మిషన్లతో మొరం తవ్విన కేసుల్లేవు**

**ఏటూరునాగారం క్రైం,జనవరి 13, (డిడి9 వార్త)**

రోడ్డు పనుల పేరుతో పెద్దపెద్ద చెట్లను నిర్దాక్షిణ్యంగా కూల్చితే అటవీశాఖ మౌనంగా ఉండటం, అదే సమయంలో అటవీ ప్రాంతం నుంచి కంకవనం తెచ్చి జాతరల సమయంలో షాపులు వేసుకునేందుకు గుడిసెలు నిర్మించుకున్న పేదలపై దౌర్జన్యంగా వ్యవహరించడం ఏ విధమైన న్యాయమని ఊరట్టం ఏరియా గుడిసెల యజమానులు ప్రశ్నిస్తున్నారు.

ఊరట్టం అటవీ ప్రాంతం నుంచి కంకవనం తెచ్చి, మేడారం జాతర సందర్భంగా చిన్నపాటి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు గుడిసెలు వేసుకున్నామని బాధితులు తెలిపారు. అయితే అటవీశాఖ పస్రా రేంజ్ అధికారులు కంకవనం తీసుకురావద్దని హెచ్చరించి, ఇప్పటికే వేసిన గుడిసెలను బలవంతంగా కూల్చివేశారని ఆరోపించారు.

ఇదే సమయంలో రోడ్డు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ భారీ యంత్రాలతో మొరం తవ్వుతుండగా, అనేక పెద్ద చెట్లు కూలిపోయాయని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై ప్రశ్నించేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని, అడిగే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు.



చెట్ల విధ్వంసంపై చర్యలు లేకుండా, పేదలు షాపులు పెట్టుకుంటే మాత్రం కేసులు పెట్టడం వెనుక మామూళ్ల వ్యవహారమే కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అటవీశాఖ అధికారులు ఇప్పటికీ తమ పనితీరును మార్చుకోలేదని, అడవిని నాశనం చేసే పనులను చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం రోజంతా గద్దెల వద్ద డీఎఫ్‌వో కూలీలతో పనులు చేయిస్తున్నారని సమాచారం. ఈ విషయం డీఎఫ్‌వో దృష్టికి ఇంకా వెళ్లలేదని, విషయం తెలిస్తే చర్యలు తప్పవని పస్రా రేంజ్ అధికారులే గుసగుసలాడుతున్నట్లు తెలుస్తోంది.

గుడిసెలు కూల్చివేతకు గురైన బాధితులు ఆలస్యంగా మేడారం చేరుకుని విలేకర్ల దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. అంతేకాకుండా అటవీశాఖ పస్రా రేంజర్, ఎఫ్ఎస్ఓ, బీట్ అధికారులు చేసిన దౌర్జన్యాన్ని సీతక్క దృష్టికి కూడా తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు.





# రోడ్డుపై దుకాణాలు పెడితే కఠిన చర్యలు

- **ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎస్ఐ శ్యాంప్రసాద్ హెచ్చరిక**
- **భద్రాచలంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక కౌన్సిలింగ్**

**భద్రాచలం జనవరి 12 డిడి9 వార్త**

పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా ఫుట్ పాత్‌లు, రోడ్లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై శ్యాంప్రసాద్ హెచ్చరించారు. సోమవారం పట్టణ సీఐ నాగరాజు ఆదేశాల మేరకు ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ఉన్న పండ్ల, పూల చిరు వ్యాపారులు మరియు వారి వర్కర్లకు పట్టణ పోలీస్ బృందం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్సై శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, వినియోగదారులు తమ వాహనాలను రోడ్డు మధ్యలో కాకుండా పక్కన సక్రమంగా నిలిపేలా వ్యాపారులే సూచనలు చేయాలని తెలిపారు. ఫుట్ పాత్‌పై నడిచే పాదచారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటం వ్యాపారుల బాధ్యతేనని స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఫుట్ పాత్ వ్యాపారులు రోడ్లను ఆక్రమిస్తే వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలను అతిక్రమించి రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులకు ఫుట్ పాత్ వ్యాపారులు పూర్తి సహకారం అందించాలని, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పట్టణంలో సురక్షిత రవాణా, ప్రజల సౌకర్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మేడారం జాతరలో గూండాగిరీ!

- **భక్తుల దాహానికి అడ్డుకట్ట**
- **నీటి సరఫరాపై యూనియన్ దౌర్జన్యం**
- **టాటా ఏస్ వాన్ తాళం చెవి లాక్కొని బెదిరింపులు**
- **నీ ప్లాంట్ నడవనివ్వం – సంపత్ రెడ్డి హెచ్చరిక**
- **ప్రాణభయంతో వాహన యజమాని సాద రవిందర్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పవిత్రమైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు సేవ చేయాల్సిన చోట భయభ్రాంతులు, బెదిరింపులు, దౌర్జన్యాలు వెలుగులోకి వచ్చాయి.

12012026,మధ్యాహ్నం మేడారం జాతర ప్రాంగణంలో భక్తులకు తాగునీటి సరఫరా చేస్తున్న టాటా ఏస్ వాన్ డ్రైవర్‌ను బెదిరించి, వాహన తాళం చెవిని బలవంతంగా లాక్కున్న ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన వెనుక ఉన్నది నీటి యూనియన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి అని తేలడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

డ్రైవర్ వెంటనే ఈ విషయాన్ని వాహన యజమాని అగు సాద రవిందర్ కు తెలియజేశాడు. గత వారం రోజుల క్రితం సంపత్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినందుకే, అదే కక్షతో ఈ దౌర్జన్యానికి దిగాడని రవిందర్ ఆరోపించారు.

ఘటన సమయంలో సంపత్ రెడ్డి బహిరంగంగానే

మా దగ్గర 25 మంది టీమ్ ఉంది...
నీ నీటి ప్లాంట్ ఇక్కడ నడవనివ్వం

అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని రవిందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వలసవాదినైన తనను లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సంపత్ రెడ్డి వల్ల తనకు తీవ్ర ప్రాణభయం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భక్తులకు నీళ్లు అందించాలనే సేవా ఉద్దేశ్యంతో మేడారం జాతరకు వచ్చి కుటీర పరిశ్రమగా పని చేస్తుంటే, తన స్వేచ్ఛను తొక్కేసేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు.

ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

పవిత్ర జాతరలో ఇలాంటి మాఫియా పద్ధతులు కొనసాగితే భక్తుల భద్రతే ప్రశ్నార్థకమని స్థానికులు, భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భక్తుల సేవలకు అడ్డుపడుతున్న నీటి యూనియన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.